
అకస్మాత్తుగా
మారిన భర్తను
అర్థంచేసుకోడానికి
ఆమె చేసిన ప్రయత్నం?

మండల
రామారావు
కధ

# కుహనాసంస్కారి

అల్లోపతి వైద్యశాలల్లోని ప్రముఖ వైద్యులంతా దయాచారికి శారీరకమైన వ్యాధి కాదనీ, కేవలం మానసిక రుగ్మత మాత్రమేననీ నిర్ధారణ చేశారు. ఈ రకమైన సుస్థీ ఎందుకు ఏర్పడిందీ అర్థంకాని అర్థాంగి మధువనకు ఆందోళన అధికమయింది. నిరంతర దీర్ఘాలోచన, ఆఫీసు పనిలో మందకొడితనం, తొట్రుపాటు, పై అధికార్లకు కూడా అతనిలో ఈ ఆకస్మిక మార్పునకు అంతుబట్టక విశ్రాంతి కొరకై బలవంతంగా అతనితో మూడు నెలలు సెలవు పెట్టించారు.

తమ పెళ్ళి రోజు పండుగ మరో ఆరు రోజులుండుటవలన మధువనకు విలువైన కానుక తెచ్చుటకై తనతో చెప్పి బంగారు అంగడికి వెళ్ళి వట్టి చేతులతో తిరిగి రావడమేకాక దయాచారిలోని ఈ ఆకస్మిక వింత మార్పునకు కారణం అతని నుండి రాబట్టుకోలేకపోయింది మధువన. తన పెళ్ళి కాకముందు దయాచారి అలాంటి బంగారపు దుకాణంలోనే తటస్థపడటం, మొదటి చూపులోనే పరస్పరం ప్రేమించుకొనడం, ఆయన తల్లిదండ్రులు తన మూడవ ఏటనే కారు ప్రమాదంలో మరణించిన సంగతి దయాచారి ద్వారా తెలుసుకోవడం, తాను కూడా అనాధ కావడం మేరేజస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ వివాహములు పైలోకంలోనే సమకూర్చబడతాయి అనే నాధుడికి ప్రతీకగా ఇద్దరు అనాధులైన తమను భార్యాభర్తలుగా ఏరి కూర్చిన ఘటన, విధి వింతల్లోని భాగంగా తామిద్దరూ ముచ్చటించుకొన్న వైనం, ఆమె కళ్ళ ముందు సినిమా రీలుగా తిరిగిపోయింది.



వరంగల్ నుండి ఇక్కడకు వచ్చి కేవలం మూడు మాసాలే అయినా తన భర్తకు అనేకమంది పెద్దలతోనూ, పై అధికార్లతోనూ సావాసమేర్పడి పలుకుబడిలోనూ, కుటుంబ పోషణలోనూ లోటులేని విధంగా వున్నా ఈ రోజున ఈ అంతుబట్టని జాడ్యానికి గల కారణం ఊహకు అందని విషయంగా పరిణమించింది మధువనకు.

జాడ్యానికి గల కారణం ఊహకు అందని విషయంగా పరిణమించింది మధువనకు.

రకరకాల వైద్యాలన్నీ నిష్ఫలం కాగా తన భర్త లోగడ ఉద్యోగం చేసివచ్చిన వరంగల్ పట్టణానికి తీసుకొని వెళ్ళి ప్రసిద్ధిపొందిన భూతవైద్యుడు యాదగిరికి చూపించింది మధువన. ఇది జబ్బుకాదనీ, బాణామతి అని యాదగిరి చెప్పాడు. మరొకచోట చేతబడి అనీ, వేరొకచోట ప్రయోగం అనీ, కోయ దొరలు దీనిని చిల్లంగి అనీ, ఎవరి రీతిలో ఎవరి తీరులో వారు విశ్లేషించారు. వారియొక్క తావీదులూ, మంత్రతంత్ర భూతవైద్యాలూ అక్కరకు రాకపోగా పదిహేనువేల రూపాయలు మధువన ఖర్చు ఖాతాలో జమపడింది.

యథావిధిగా భర్తకు నిద్రమాత్రలిచ్చి నిద్రపుచ్చి తానూ విశ్రమించ నిర్ణయించిన తరుణంలో మధువన అంతరంగంలో చటుక్కున ఓ మెరుపులాంటి ఆలోచన స్ఫురించింది. కొన్ని సంవత్సరాలుగా తన భర్త ఉదయం నిద్రలేచిన సమయం మొదలుకొని రాత్రి నిద్రకుపక్రమించే వరకు తాను వ్రాసుకొన్న డైరీలను ఇన్నాళ్ళు ఎందుకు భద్రంగా, గుప్తంగా పెట్టెలో పెట్టి తాళం వేస్తుందీ తెలుసుకోవాలనే ఆరాటం ఆమెలో అధికమయింది. అర్థరాత్రి తానునిద్రలేచి దయాచారి సుషుప్తిలో వున్న తరుణంలో ఆ పెట్టె తాళాలు బద్ధలుకొట్టి ముఖ్యంగా వర్తమాన సంవత్సరం ఆ నెల ఏడవ తేదీ శనివారం పేజీ త్రిప్పి చూసింది. "ఈ రోజు పది గంటలకు నేను మధువనకు మేరేజ్ డే ప్రజంటేషన్ తెచ్చుటకు వన్ టౌన్‌కు వెళ్ళుచున్నాను అని వ్రాసివుంది. అదే ఆ డైరీలోని అతను ఆఖరి చేవ్రాత.

మూఢనమ్మకాల విశ్వాసమున్న మధువనకు దీర్ఘాలోచనలోపడి నిద్రపట్టలేదు. వన్ టౌన్‌లో ఏదైనా పాదు త్రొక్కినాడా! దారిలో ఏదైనా దిగదుడుపు నీళ్ళు దాటినాడా! అంగడి వానితో ఏదైనా పేచీపడినాడా! ఆమె ఆలోచనలు పరిపరివిధాల పరుగెత్తసాగాయి.

ఇన్నాళ్ళూ ఆమె ఈ విషయమై సుదీర్ఘ పరిశోధన జరుపుతుంది. తన అన్వేషణలోని అన్ని రకాల ప్రయత్నాలూ విఫలమయ్యాయి. రోజులు బరువుగా దొర్లుతున్నాయి. కాళేశ్వరరావు మార్కెట్ పండ్ల దుకాణం వద్ద తన మిత్రురాలు దీప తారసపడింది ఆ రోజు మధువనకు. "మధూ! మీ ఆయన్ని నెల్లాళ్ళ క్రితం వన్ టౌన్ మార్వాడీ దుకాణంలో చూచానోయ్! పెళ్ళినాటికన్నా ఎంత హేండ్‌సమ్‌గా ఉన్నాడనుకున్నావ్!" అంది దీప.

మధువన హృదయాన్ని ఎవరో కెలికినట్లయింది. ఆమె అంతరాళంలో ఏదో అపశృతి ధ్వనించింది. ఒకవేళ దీపదృష్టి (దిష్టి) దయాచారికి సోకిందేమో లేక దీపవలలో తన భర్తపడినాడేమో! అంతులేని అపసవ్యపు ఆలోచనలు ఆమె మెదడులో మెదలసాగాయి.

"ఇద్దరూ మాట్లాడుకున్నారా?" మధువన శ్లేషగా ప్రశ్నించింది.

"నేను మాట్లాడలేదు. ఆయన మార్వాడీ ఫూల్‌చంద్‌తో ఏదో ఘర్షణపడుతున్నాడు. నేను ఏణ్ణర్థం పిల్లకు గాజులు ఆదెశచ్చు

టకు అక్కడ ఉన్నాను'' అంది దీప.

దీపనుండి ఏదో అనూహ్యమైన, ఆసక్తికరమైన రహస్యాన్ని సంగ్రహించబోతున్నాననే ఆశ మధువన మస్తిష్కంలో మెదిలింది.


''ఊ! తర్వాత!'' అంది మధువన.

''తర్వాత ఏమి జరిగిందో నాకు తెలియదు. నా దారిన నేను వచ్చివేశాను'' అంది దీప.

దీప ఇచ్చిన అడ్రసు ప్రకారం వన్ టౌన్‌లోని ఫూల్‌చంద్ షాపు తెలుసుకోవడానికి కష్టం కాలేదు మధువనకు మర్నాడు. వంటరిగా షాపులోనికి వెళ్ళి వివరాలు తెలుసుకొనుటకు ఎంత ప్రయత్నించినా చోటు పెట్టలేదు యజమాని. తాను కలక్టరేట్‌లో పనిచేస్తున్న దయాచారి భార్యననీ, నెల రోజుల క్రితం వారు తనభర్తతో పడిన ఘర్షణ వివరాలు తెలియజేయని యెడల పోలీసు రిపోర్టు ఇచ్చేదనని బెదిరించింది మధువన. ఫూల్‌చంద్ ఆమె బెదిరింపులను ఖాతరుచేయలేదు.

ఆ సంఘర్షణచూసిన ఆ అంగడిలో తరచూ కాఫీ, టీలు అందించే పిల్లవాడు మధువన తిరుగుముఖంలో ఆమె వెనుకనే వచ్చి బంగారపు వస్తువులు చూపడానికి దయాచారిని వెనుకవైపు కట్టుదిట్టంగావుండే భూగృహంలోకి తీసుకొని వెళ్ళగా అక్కడ చేతిపనిచేసే ఓ ముదుసలి వ్యక్తితో ఏదో ఘర్షణపడగా, ఆయన్ను బలవంతంగా వెలుపలకు నెట్టి వేశారని రహస్యంగా మధువనతో చెప్పాడు. ఆ పిల్లవాని రహస్యం దీప నుడివిన విషయానికి బలం చేకూర్చింది.

ఫూల్‌చంద్ నగరంలో లేని సమయం తెలుసుకుని మధువన మరల అదే షాపునకు ఒకనాడు వెళ్ళింది. టీలు అందించే ఆ పిల్లవాని సాయంతో వెనుకవైపునవున్న భూగృహంలోనికి చొరబడింది. అక్కడ మాసిన గడ్డంతో, లోతు కళ్ళతో, ముక్కుమీదకు జారిన కళ్ళజోడుతో బక్కచిక్కి సంస్కార విహీనంగా ఒక చిన్న కుంపటి ముందు కూర్చొని సంబంధిత పరికరాలైన



## ప్రేమ

''అమ్మా! నేను ప్రేమలో దిగుతున్నాను'' ప్రకటించాడు గోపీ.

''జాగ్రత్త నాయనా పెళ్ళి వరకూ వెళ్ళకు'' సలహాయిచ్చింది తల్లి.

— సిహెచ్. వి.వి.ఎస్.మూర్తి
(కొమరగిరిపట్నం)

పట్టెడి, దుంప, సుత్తి, కారు, గొట్టం, కమ్మిచ్చు, పటకారు, జవగారు వగైరాలను చుట్టూ ఉంచుకొని తనపనిలో నిమగ్నమైవున్న ఓ కష్టజీవిని చూచింది మధువన.

ప్రక్కనేవున్న కుర్చీపీటను ముందుకు జరుపుకొని కూర్చొని అతన్ని స్వతంత్రంగా పలుకరించింది మధువన.

"నాకు ఓ చిన్న ఉంగరంచేసి పెడ్తావా తాతా?"

"యజమాని ద్వారా ఆర్డరివ్వండి"

"యజమాని లేరటగా!"

"అవును. రెండు రోజులాగిరండి. వస్తారు!"

"అలాగేలే! నీ పేరేమిటి తాతా" నవ్వుతూ అడిగింది మధువన.

ఆమె కలుపుగోలుతనపు సంభాషణ అతన్ని ఆకట్టుకుంది.

"పెద వీరబ్రహ్మచారి" అతను సమాధానమిచ్చాడు.

"స్వగ్రామం?"

"పెద్ద అవుటపల్లి!"

"ఇక్కడకు వచ్చి ఎన్నాళ్ళయింది?"

"మూడు సంవత్సరాలయింది!"

"ఇంతదూరం ఎందుకు వచ్చావు?"

"కొడుకు తన్ని తరిమేస్తే పొట్టచేతబట్టుకు వచ్చాను"

"మరి నీ కింకెవరూలేరా"

ఉన్నాడు. ఒకే ఒక కవల తమ్ముడు. అతను చిన వీరబ్రహ్మచారి"

"ఆయన ఎక్కడ! ఆయనైనా చూడడా నిన్ను"

"తనకే దిక్కులేదు. నన్నేం చూస్తాడు ఆయన. ఆరేళ్ళ క్రితం శ్రీశైలం వృద్ధ శరణాలయంలో తలదాచుకొనే వాడు. ఆ తర్వాత కనపడలేదు. ఇప్పుడు బ్రతికివున్నాడో లేదో తెలియదు"

"ఆయనకు పిల్లలు"

"ఒకే కొడుకు. ఎక్కడో తెలంగాణాలో ఏదో ఆఫీసులో గుమాస్తాగిరి వెలగపెడ్తున్నాడట! మేము జన్మతః కవలలైనా మా అన్నదమ్ములిరువురి పుత్రులు బుద్ధిలో కవలలు!" పెద వీరబ్రహ్మచారి కనుగుడ్లలో క్రోధాగ్నితో కూడిన రుధిరజ్వాలలు కనిపించాయి మధువనకు.

"వారిద్దరి పేర్లు?"

"నీకు అనవసరం అమ్మాయి!" అని సాగదీస్తూ సమాధానమిచ్చాడు పెదవీరుడు.

"ఈ మధ్య నీవు ఎవరితోనో ఘర్షణ పడ్డావట ఇక్కడ?"

"అలాంటిదేమీ లేదే!" సూటిగా అబద్ద మాడాడు పెదవీరబ్రహ్మచారి. తన భర్త ఆ రోజున ఘర్షణ పడింది మరొక చేతిపనివానితోనా! బంగారపు వస్తువులు మజూరి విషయంలోనా! తయారీ విషయమా! తన భర్త లోగడ ఇక్కడ ఏదైనా బకాయిగా ఉన్నాడా! సమాధానం దొరకని ప్రశ్నపరంపరలు ఆమెను వెంటాడుతూనే ఉన్నాయి.

వివరాలు ఇంకా రాబట్టుకోవాలనే ప్రయత్నంలో అడ్రసు తెలుసుకుని మిత్రురాలు దీపఇంటికి వెళ్ళింది మధువన.

అఖండమైన కీర్తి, అమోఘమైన ధనార్జన అపూర్వమైన సాంసారిక జీవితంతో విరాజిల్లుతూ శోభాయమానంగా వున్న ఆ పెద్ద భవంతి ముందు గుర్కా అనుమతితో

కాలిడింది మధువన. తన మిత్రురాలైన మధువనను ఆప్యాయం తోడ్కొని వచ్చి ఏర్లష్ఠం పిల్లను ఆమెకు అందించి సోఫాలో కూర్చొనబెట్టింది దీప. మధువన ఆ బిడ్డను ముద్దిడునంతలో దీప తనభర్త అయిన డా. మేఘనాథ్ ని తీసుకొని వచ్చి మధువనను తన చిరకాల మిత్రురాలుగానూ, కలెక్టరేట్ లో పనిచేసే దయాచారి భార్యగానూ పరిచయం చేసింది. వారు ఆమెకు చక్కటి ఆతిథ్యాన్నిచ్చిన మీదట దయాచారి యొక్క మనో వైకల్యాన్ని గూర్చి తెలుసుకున్న డా. మేఘనాథ్ దంపతులు ఎంతో వ్యధచెందటమేగాక డాక్టరుగా తన శక్తివంచన లేకుండా వైద్యాన్నందిస్తానని హామీ ఇచ్చాడు డా. మేఘనాథ్.

మేఘనాథ్ తండ్రి అందమైన తెల్లటి కమీజుతో, పైన బిళ్ళ మడత కండువాతో ధోవతితో చేతికర్రను వయ్యారంగా ఊపుచూ ఠీవిగా మెట్లు దిగివచ్చి తన కుమారునితో కారులో వెలుపలికి వెళ్ళిపోయాడు.

దీప మాట్లాడుతూనే వుంది. ఆ పెద్దాయన తన మామగారనీ, తన భర్త పుట్టుకతోనే తన తల్లితండ్రులు ప్లేటకంతో చనిపోవుటచే మేనమామవద్ద పెరిగారనీ, పెరిగి పెద్ద డాక్టరు అయిన తర్వాత తాను అనాథగా అనిపించుకోవడం భరించలేక పోయారనీ— "నేను అనాథగా ఎందుకు బ్రతకాలి?" అంటూ వృద్ధ శరణాలయాల చుట్టూ తిరిగి ఈయనను తీసుకొనివచ్చి తండ్రిగా పెంచుకుంటున్నారనీ, ఈ విషయం తెలియని వారందరికీ ఆయనను తనకన్న తండ్రిగా పరిచయం చేస్తారనీ, అదే ఆయనలో ప్రత్యేకత, విశిష్టతనీ, తన భర్త ఎంతో సహృదయులనీ, తననుకూడా పువ్వుల్లో పెట్టి పూజిస్తారనీ తన భర్త మేఘనాథ్ ను గూర్చి పొగడ్తలతో ముంచెత్తుతూన్న సమయంలో మధువన చేతిలోవున్న పిల్ల 'కెవ్వు'మనటంతో ఆ పొగడ్తలకు ఫుల్ స్టాప్ పెట్టింది దీప. మధువన నేత్రాల నుండి అకస్మాత్తుగా ఆనందబాష్పాలు నేలరాలాయి. పిల్లలులేని దంపతులు అనాథ శరణాలయాలనుండి

# కంప్యూటర్ సర్జరీ



కంప్యూటర్లతో పనిచేసే మరమనుషులు మనమధ్యకు వచ్చి చాలా సంవత్సరాలైంది. ప్రస్తుతం పరిశ్రమలో మరమనుషులు చేయలేని పనంటూ లేదు! ఇప్పుడే కంప్యూటర్ మనుషులు ఆపరేషన్ థియేటర్ కు కూడా ప్రవేశించి కాలిఫోర్నియాలోని స్క్రామెంటో సుట్టర్ ఆసుపత్రిలో ఓ రోగి తుంటికి ఆపరేషన్ చేశాయి! ప్రపంచంలో మరమనిషి చేసిన మొట్టమొదటి శస్త్రచికిత్స ఇదేనని ఆసుపత్రి అధికారులు అంటున్నారు. డిసెంబర్ నెలలో జరిగిన ఈ ఆపరేషన్ వైద్యరంగంలో ఓ నూతనాధ్యాయాన్ని సృష్టిస్తుంది! —జూపిటర్

పిల్లల్ని కొని తెచ్చుకొని పెంచుకుంటారేగాని ఈ రకంగా తండ్రిగా తెచ్చి పెంచుకొనే వారు ఈ ప్రపంచంలో వుంటారా అనే ఆశ్చర్యంతో కూడిన అనుమానాన్ని మనసులో వెలిబుచ్చింది మధువన.

తన భర్తను ఈ దుస్థితిలో ఓదార్చే ఒక తండ్రి, తన కొక మామ, ఒక పెద్ద దిక్కుగా తాముకూడా ఎవరినైనా తెచ్చుకుని వుంటే ఎంతో ఆనందంగా, ధైర్యంగావుండేదనే ఒక ప్రగాఢమైన వాంఛ ఆమె హృదయంలో చోటుచేసుకుంది. ఈ అంతరంగ మధనంలో మధువన ఫూల్‌చంద్ విషయం దీపను అడగడానికి వాయిదా వేసుకుంది.

తన మాటను అవగాహన చేసుకొనే పరిస్థితిలో లేకపోయినా మేఘనాథ్ దంపతుల సంస్కారవంతమైన సంసారాన్ని కథలు కథలుగా జోలపాటుగా దయాచారికి వినిపించి మనశ్శాంతి, మార్పు కొరకు బలవంతం మీద అతనిని ఒప్పించి మరురోజు ఉదయం డా. మేఘనాథ్ ఇంటికి తీసుకొని వెళ్ళింది మధువన.

దయాచారి దంపతులను వారు సాదరంగా ఆహ్వానించారు. దీపను తన భార్యగా, ఆ పెద్దాయనను తండ్రిగా పేరు వినవీర్రబహ్మాచారిగా పరిచయం చేశాడు డాక్టర్ మేఘనాద్ దయాచారికి. వినవీర్రబహ్మాచారి పేరు చెప్పగానే దయాచారి కనుల వెంట ఏకధారగా ప్రవహిస్తున్న నీటిని గమనించాడు డా.మేఘనాథ్.

ఒక్క ఉదుటున ముందుకు దూకి "రా నాన్నా రా! మనింటికి పోదాం! నిన్ను దేవుడిగా కొలుచుకుంటాను రా నాన్నా!" అంటూ ఆ పెద్దాయన కాళ్ళమీద పడ్డాడు దయాచారి.

ఆ పెద్దాయన ముఖ కవళికల్లో ఎలాంటి మార్పు కనపడకపోగా కదలక మెదలక శిలగా, గంభీరంగా, గుంభనగా, అచేతనుడుగా నిలబడి ఉన్నాడు. దయాచారి యొక్క ఈ వింత ప్రవర్తనను జాలిగా చూస్తున్న డా.మేఘనాథ్ అతనిని పైకి లేవనెత్తి "నాన్న నావద్దనే సుఖంగా వున్నాడు గదా! రోజూ నీవు వచ్చి వెళ్తుందు. త్వరలో నీ ఆరోగ్యం కుదుట పడ్తుందిలే!" అని ఓదార్చాడు.

చూచిన పెద్దవాళ్ళందరినీ తన తండ్రిగా భావించే ఈ ప్రవృత్తిని కేవలం ముదిరిన మానసిక వ్యాధిగా నిర్ధారించుకున్నది మధువన.

మధువన శోకతప్త హృదయంతో దయాచారిని బలవంతంమీద డా.మేఘనాథ్ కారులో తన ఇంటికి తీసుకొని వెళ్ళి విశ్రాంతి పుచ్చింది. అంతరంగంలో ఆమె ఆలోచనలు పరిపరివిధాల పరిభ్రమిస్తున్నాయి.

ఇతర అన్వేషణలతో పాటు తన పరిశోధనలలోని భాగంగా వంటరిగా అర్థరాత్రి సమయాన భర్త వ్రాసిన డైరీలన్నింటిని ముందు ఉంచుకొని ఒక్కొక్కటీ చదవడం మొదలుపెట్టింది. మధువనకు ఆశ్చర్యంతో కూడిన అంశాలతో నిండిన డైరీలో ఒక పేజీ కంటపడింది ఆ ప్రయత్నంలో.

జనవరి ఇరవైరెండు: ఈ రోజు సెలవలకు స్వగ్రామమైన పెదలవుటపల్లికి వచ్చాను. నాన్న ఆకారం భయంకరంగా వుంది.


చిక్కి శల్యమైన శరీరం— కాంతిలేని గాజుకళ్ళు— కుల వృత్తే ధ్యేయంగా పెట్టుకొని రెక్కలు ముక్కలు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టి నాకు పట్టణానికి పంపుతున్న పరిస్థితి— ఆయన కష్టాన్ని పణంగా పెట్టి విద్యనభ్యసించేకన్నా కాలేజీ చదువు మానడం మంచిదేమోనని నాన్నతో అన్నాను. ఇంకొక మూడునెలల్లో డిగ్రీ పూర్తవుతుంది. ఆ తర్వాత మన కష్టాలన్నీ గట్టెక్కుతాయి — అని నాకు ప్రోత్సాహమిచ్చారు నాన్న''.

మధువన ఆలోచన మూడేళ్ళు వెనక్కు వెళ్ళింది. ఎవరీ నాన్న! తన భర్త మూడవ ఏటనే కారు ప్రమాదంలో తన తల్లిదండ్రులు మరణించినారని పెళ్ళికి ముందే విశదం చేసినమాట అవాస్తవమా! బూటకమా! కట్టుకథా! మధువన ఆతృతతో వేగంగా డైరీలోని పేజీలు తిప్పుకుపోతుంది.

సెప్టెంబర్ ఇరవై: నాన్న ఇంట్లోంచి వెళ్ళిపోయి అప్పుడే పది రోజులయి పోయింది. నన్ను అనాథగా మిగిల్చిపోయారు. తీవ్ర అన్వేషణలూ, పత్రికా ప్రకటనలూ సత్ఫలితాల్నివ్వలేదు. ఆయన ఆత్మగౌరవం, ఆత్మాభిమానం, పట్టుదలా కల మనిషి. బ్రతికి వుంటారనే ఆశలేదు. చిన్న తమాషాకే నాకింత శిక్షా!

మధువన మరో పదిపేజీలు వేగంగా వెనక్కు వెళ్ళింది. మధువన నయనాలు వెనుకనుండి బలవంతంగా నెట్టుకొస్తున్న అశ్రుబిందువు లొక్కొక్కటి తాను తిప్పుతున్న ఒక్కొక్క పుట మీద వ్రాలి వాటిని పునీతం చేస్తున్నాయి.

తన భర్త కుహనా సంస్కారి అనీ, కపట ప్రేమికుడనీ, అమృత భాండంగా భావించిన ఆయన కేవలం 'అనృత భాండం' అనీ నేటి తన భర్త ఈ మనోవ్యధకు కారణభూతుడే ఆయనతో ఘర్షణపడిన పెద వీరబ్రహ్మాచారి అనీ, ఆయన తమ్ముడు చిన వీరబ్రహ్మాచారి డా.మేఘనాథ్ పెంపుడుతండ్రి అనీ, ఆయన తన భర్తకు జన్మనిచ్చిన తండ్రి అని, ఊహించడానికి ఆ డైరీలోని సెప్టెంబర్




ఖరవయ్యో తేదీకి పదిపేజీలుముందున్న పుటలో లిఖించబడి రహస్యంగా ఉంచబడిన ఆ అక్షరసత్యాలే ఆధారభూతాలు అయినాయి మధువనకు.

సెప్టెంబర్ పది: ఇది నేను ఉద్యోగంలో చేరిన రోజు. నేను ఘనంగా ఏర్పాటుచేసిన విందుకు తోటి ఉద్యోగులు, పై అధికార్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఎంతోమంది హాజరయ్యారు. అమాయకంగా, అనాగరికంగా, అనాకారిగా కన్పిస్తూ ఆనందంతో హాలంతా హడావిడిగా తిరుగుతూ మా బాస్ దగ్గరగా వచ్చిన నాన్నను చూచి ఇతనెవరు అని మా బాస్ ప్రశ్నించినప్పుడు నేను సిగ్గుపడ్డాను. ''పేరు చినవీరబ్రహ్మచారి—మా పాలేరు'' అని చిన్న తమాషా చేశాను.

మధువన ఆ రాత్రే డా.మేఘనాథ్ ఇంటివైపుకో మరెక్కడికో పరుగెత్తింది.

*




డిజైన్: ఆర్.తారాబాలకృష్ణ(హైదరాబాద్)